## పరిచయం

## విభజన

# అది ఎందుకు జరిగింది?

*మూల వాక్యము: 1 మరియు 2 రాజులు*

కొద్ది వారాల క్రిందట ఒక వార్త నా యొద్దకు వచ్చింది: దీర్ఘ కాలంగా బాగా గౌరవించబడిన ఒక సువార్తికుడు తన భార్యకు అపనమ్మకంగా ఉంటూ, తన కుటుంబాన్ని నాశనం చేసుకున్నాడట. ఆ వార్త నన్ను స్తంభింపజేసింది. అది అలా జరుగకపోవచ్చునన డానికి వీలైన మార్గాలన్నిటిని ఆలోచించాను. "అతనికి లేఖనాలు తెలుసు. బహిరంగంగాను ఒంటరిగాను అనేక సంవత్సరాలు నీతికి కట్టుబడియుండాలని ఉపదేశించాడు. అతడు వివేకముగలవాడై పాపం యొక్క స్వభావాన్ని ఎరిగినవాడు. అతడు దైవభక్తిగల జనులచేత ఎల్లవేళలా చుట్టబడియుంటాడు. వారు దేవునికి నమ్మకంగా ఉండాలని ఎవరినైనా ప్రోత్సహించుతుంటారు" అని నాలో నేను ఆలోచన చేశాను.

"లేదు," "ఇది జరిగియుండదు" అని నాకు నేనే చెప్పుకున్నా. అయినా, ఆ వర్తమానం ఖచ్చితమైనది; అది అలాగే సంభవించింది. నిజమైన క్రైస్తవుడుగా ఉండడానికి అన్ని అవకాశాలు అతనికి ఉన్నా, సువార్తికుని పనిని నాశనపు కుప్పలలో దిమ్మరించి, తన జీవితాన్ని, కుటుంబాన్ని చిందరవందర చేసేలా అపవాదికి అతడు చోటిచ్చాడు.

ఇశ్రాయేలు దేశము రెండుగా విభాగింపబడడాన్ని గూర్చి మనం చదివినప్పుడు ఆలాటి ఆలోచనలే మనకు వస్తాయి. సమూయేలు దినాల్లో (1 సమూయేలు 8:1–4), దేవుడు ప్రజల మొరను సమ్మతించి, ఇశ్రాయేలుకు ఆయన ఒక రాజును అనుగ్రహించాడు. మొదటి ముగ్గురు రాజుల కాలంలో – సౌలు, దావీదు, మరియు సొలొమోను – 120 సంవత్సరాలు (దావీదు యొక్క $7^1/_2$ సంవత్సరాల ఏలుబడి చేర్చినట్టయితే[1]), ఇశ్రాయేలు రాజరికము ఐక్యతను అనుభవించింది. మరియు భౌతిక రాజ్యము దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానానికి పాక్షిక నెరవేర్పైయున్నది (ఆదికాండము 12:5–7). సొలొమోను మృతి, రెహబాము సింహాసనాన్ని అధిష్ఠించడంతో, ఒకటిగా ఉండిన ఇశ్రాయేలు ఏక రాజ్యము శాశ్వతంగా చీలిపోయింది. అది రెండుగా విభాగించబడింది. ఉత్తర రాజ్యము పది గోత్రములతో చేయబడింది, దక్షిణ రాజ్యము యూదా, బెన్యామీనీయులతో చేయబడింది.

"ఇశ్రాయేలు కాదు!" అని మనమంటాం. ఏ యితర దేశమైనా చట్ట విరుద్ధమైన బల ప్రయోగం క్రింద పడవచ్చునేమో, గాని దేవుని జనం అలా పడరు! ఇశ్రాయేలు దేవునిచే ఏర్పరచుకొనబడిన జనం, దేవునిచే నడిపింపబడ్డారు, లోకపు చరిత్రలో మరి

ఏ యితర దేశం దీవించబడనంతగా దేవుడు వారిని దీవించాడు. అనేక పర్యాయములు ఇశ్రాయేలు దేవుని చేతి పనిని చూచింది. అద్భుతమైన ఆయన శక్తి శత్రువులను జయించేలా వారిని బలపరచింది, వారికి ఆహారం ప్రసాదించింది. వారు దేవునెరుగుదురు, ఆయన సహాయానికి వారికి మార్గముంది. ఈ సంగతులను మనం చదివినప్పుడు, "తప్పక ఇశ్రాయేలు బలంగా నిలుస్తుంది, వారి మార్గంలో వచ్చే శోధనలను, కష్టాలను అది తట్టుకొంటుంది. విభజన జరుగనేరదు అని మనం అనుకుంటాం." అయినప్పటికి, ఇశ్రాయేలు విభాగింపబడింది.

ఎందుకు? అది ఎలా సంభవించింది?

వివేచింపదగిన అయిదు విషయాలు విభజనకు హేతువయ్యాయ్.

## అసూయ

గోత్రముల మధ్య అసూయ దీర్ఘ కాలంగా తాండవమాడింది (నిలిచియుంది). మూడువందల మందితో విజయం సాధించిన తరువాత, గిద్యోను ఎఫ్రాయీమీయుల అసూయతో కూడిన ప్రశ్నను ఎదుర్కోవలసి వచ్చింది: "నీవు మా యెడల చూపిన మర్యాద యెట్టిది? మిద్యానీయులతో యుద్ధముచేయుటకు నీవు పోయినప్పుడు మమ్మునేల పిలువలేదని చెప్పి అతనితో కఠినముగా కలహించిరి" (న్యాయాధిపతులు 8:1). ఎఫ్రాయీమీయులు చేసినదాన్ని పొగుడుతూ కలకలలాడే నీళ్లను గిద్యోను నెమ్మదిపరచగలిగాడు. ఏదియెలాగున్నా, సంవత్సరాల తరువాత, యెప్తా ఎఫ్రాయీమీయులచే అదే ప్రశ్నను ఎదుర్కోవలసి వచ్చింది; దానికి అంతరంగపు కలహం వచ్చింది (న్యాయాధిపతులు 12:1–3). దావీదు చివరి దినాల్లో, అబ్షాలోముతో అతడు యుద్ధాన్ని ఎదుర్కొన్న తరువాత, అతడు యూదావారిచే ఆహ్వానింపబడ్డాడు, కాని "మా సహోదరులగు యూదావారు ఎందుకు నిన్ను దొంగిలించుకొని, నీ యింటివారిని నీవారిని యొర్దాను ఇవతలకు తోడుకొని వచ్చిరని" అడిగారు (2 సమూయేలు 19:41). షీబాచే నడిపింపబడి, 11 గోత్రాలు యూదానుండి లాగివేయబడి – "దావీదులో మాకు పాలులేదు యెష్షయి కుమారునితో మాకు వంతులేదు" అని అన్నారు (2 సమూయేలు 20:1). దావీదు షీబాతో వ్యవహరించాడు, దానితో విభజన అనేది జరుగకుండ పోయింది; కాని రెహబాము కాలంలో సంభవించిన శాశ్వత విభజనకు అది (ఆ సంభవం) ముంగుర్తు అయి ఉంది.

అసూయ అనే అతుకు అనేక సంవత్సరాలు ఉండనియ్యడం జరిగింది. సంపూర్ణంగా ఎదిగిన విభజన అనేది ఒక్కసారి లోపలనుండి ప్రేలి రావడానికి రెహబాము కారకుడయ్యాడు. క్లిష్టపరిస్థితిలో శీలము సృజింపబడదు అది కేవలం బయలుపరచబడు తుంది. అలాగే, చెడుగు (కీడు) కూడ దీర్ఘకాలం పైకి అగపడకుండ ఉంటుంది. కాని ఒత్తిడుల క్రింద వడిగల ప్రవాహంలా బయలుపడుతుంది.

## ఉత్తర ప్రత్యుత్తరాలు లేకపోవడం

యూదావారినుండి తక్కిన గోత్రాలను దూరం చేసింది భౌగోళికమయ్యింది – పర్వత శ్రేణులు ఉత్తర పాలస్తీనాకును, యూదాకును మధ్య నిలిచి ఈ రెండు భాగాల మధ్య రాకపోకలు ఉత్తర ప్రత్యుత్తరాలను కష్టతరంగా చేశాయి. కృపవలన, దేవుడు ఈ భాగాన్ని వారికిచ్చాడు. ఏదియెలాగున్నా, దేవుని ప్రజలకు స్వాభావికమైన సహవాసము, ఐక్యత అనేవాటిని నిలుపుకొనడానికి ప్రయాస అవసరమైయుంది. మంచి కుటుంబం, సమాజ జీవితం అనేదానిలో నిగూఢమైన సవాలును ఎదుర్కొనే దానికంటెను ఒకదానిలో "స్థిరపడిపోయి" జీవితాన్ని అంగీకరించడం సులభం.

ఇశ్రాయేలునుండి జనములు, కుటుంబాలు పాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. రాక పోకలకు ఉత్తర ప్రత్యుత్తరాలకు సమయం అవసరం. దుష్టత్వం (చెడుగు) జయించేలా అనుమతించడం ఏమీ చేయక ఊరకుండడమే. మితిమీరిన దుష్టత్వపు చేతిలో ఓటమిచే ఎలాగో అలాగే తప్పు లేక నేరంవలన ఎక్కువ క్షీణత కలుగుతుంది. తప్పుడు సమాచారాన్ని నమ్మవచ్చు, త్వరలోనే ప్రేమగల సంబంధాలు చెడిపోవచ్చు. సమ్మతిగా జీవించడానికి సమయం, రాకపోకలు లేక ప్రత్యుత్తరాలు కలిసియుండడం అవసరం.

## విగ్రహారాధన

గోత్రములన్నిటిని కలిపి భద్రంగా నిలిపింది యెహోవా ఆరాధన. ఆత్మ సంబంధమైన ఆ బంధం సొలొమోను కాలంలో విగ్రహ సంబంధమైన ఆరాధన యొక్క ప్రవేశంతో బలహీనపరచబడింది. రాకపోకలు – ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగక పోవడం అలక్ష్యం అయితే, విగ్రహారాధనను అంగీకరించడం భ్రష్టత్వమైయుంది.

దేవుని ఆరాధించుటలో నమ్మకంగా ఉండలేకపోవడం ఏ జనమునకైనా, కుటుంబానికైనా చేటే. దేవుని విసర్జించినవారు బాధలకు, విపత్కరమైన బాధలకు గురియౌతారు. దానికి ఫలితం ఎల్లవేళల విభజనయే కాకపోవచ్చు. అయితే దేవుని విడిచిపెట్టడం ఎల్లవేళల భయంకరమైన, నాశనకరమైన ఫలితాన్నే యిస్తుంది.

## ఆలోచన లేమి

దుబారా ఖర్చుతో కూడిన తన భవన నిర్మాణ కార్యక్రమములోని సొలొమోను కోర్కెలు అధిక పన్నుల భారాన్ని, బలవంతపు చాకిరిని చేయించుకునేలా చేశాయి. ప్రజల హృదయాల్లో గాఢంగా పాతుకుపోయిన అసంతృప్తి రగులుకొని కుమిలి కాలుతుంది. కొంత పరిధిలో పన్నులు విధించడం అవసరం, అది సరియైనది కూడా. అయితే పన్నులు ముంచివేసే భారంగా మారినప్పుడు – ముందో వెనుకో తిరుగుబాటు రేగుతుంది.

రెహబాము యొక్క ప్రారంభోత్సవం తరువాత, వారు గతంలో భారముల క్రింద ఉన్న తమ భావాన్ని జనులు అతనికి సూచించారు:

జనులు అతని (యరోబామును) పిలువనంపగా యరోబామును ఇశ్రాయేలీయుల సమాజ మంతయును వచ్చి రెహబాముతో నీలాగు మనవి చేసిరి, "– నీ తండ్రి బరువైన కాడిని మామీద ఉంచెను; నీ తండ్రి నియమించిన కఠినమైన దాస్యమును మామీద అతడు ఉంచిన బరువైన కాడిని నీవు చులకన చేసినయెడల మేము నీకు సేవచేయుదుము" (12:3, 4).

మూడు దినాలు ఆలోచించిన పిమ్మట, సొలొమోను కావాలని కోరిన దాన్ని మించి అతడు వారి యొద్దనుండి కోరనున్నట్టు తెలిపాడు! వారు యికను ఏ మాత్రమును భరించలేరు.

## సామర్థ్యం లేని నాయకత్వం

వృద్ధులును, జ్ఞానం గలవారి సలహానుసరించడానికి మారుగా, తన నాటి యౌవనస్థుల సలహాను ఆలకించడం రెహబాము యొక్క బుద్ధిహీనతయై ఉంటుంది (12:8). సాధారణంగా, జనులు విభజనలో దిగజారిపోరు; అయితే వారు అందులోనికి నడిపింపబడ్డారు! సరియైన నాయకుడు, కొంత తెలివిగలవాడైయున్నట్టయితే, ఈలాటి అనర్థకాన్ని ఆపియుండేవాడే సరిగదా, అనేక సంవత్సరాలుగా ఏర్పడుతున్న చీలికను అతడు అతికించేవాడే. అయితే రెహబాము సరియైన వ్యక్తి కాదు. చతురస్రపు రంధ్రంలో బిగింపబడడానికి రూపొందిన గుండ్రముగా చేయబడిన మేకైయున్నాడు. అవసరంలేని లక్షణాలు అతనికున్నాయి, అవసరమైనవి అతనికి లేవు. అహంకారము, స్వబుద్ధిని ఆధారం చేసికొనడం, చిన్న మనస్సు గలవాడై, ఆలోచన గాని, అణకువగాని, కామన్‌సెన్స్‌గాని అతనికి లేదు.

అసూయ, అవసరమైన ప్రత్యుత్తరాలు, అనాలోచన, సామర్థ్యంలేని నాయకత్వం ప్రధానమైన సమయంలో విభేదించిన కలహం జరిగింది. తత్ ఫలితంగా, శాశ్వతమైన ఏర్పాటు, విభజన జరిగింది. దీనివైపు చూచి నేర్చుకుందాం.

## ముగింపు

భక్తిహీనమైన ఈ దేశానికి భక్తిగల నాయకత్వం లేనందున, విభజన జరిగింది. బయలువెడలే రెండు దేశాలు ఎలాగుంటాయి?

ఇశ్రాయేలుకు 9,375 చదరపు మైళ్లు విస్తీర్ణముంది. యూదా యొక్క భూభాగం కంటె యిది మూడంతలు పెద్దది. ఈ భూభాగం పెద్దది మాత్రమే గాక, ఐశ్వర్యమైనది కూడా. యూదాకంటెను ఎక్కువ నైసర్గిక సహజ వనరులు కలిగినదైయుంది. ఇశ్రాయేలు భూభాగంలో, పరిశుద్ధ సంబంధాలు కలిగినదైయుంది: వాగ్దాన భూమిలో అబ్రాహాము మొదటి స్థావరమైన షెకెములో అతడు బలిపీఠాన్ని కట్టాడు; అనేక సంవత్సరాలుగా దేవుని ప్రత్యక్ష గుడారము షిలోహులో నిలిచియుంది; బేతేలు, రామా, మరియు గిల్గాలు అనే పట్టణాల్లో సమూయేలు ప్రవక్తగా సంచరించి, ప్రకటించి, ప్రార్థించాడు. అది విశాలమైన భూభాగాన్ని, పది గోత్రాలతో కూడినదైయుంది. గనుక ఎక్కువమంది

జనాభాను గలిగి, యూదాను మించినదైయుంది. ఉత్తర రాజ్యము యూదాకంటె రెండంతలు జనాభాగలదై యుంది. అందునుబట్టి "ఇశ్రాయేలు" జాతీయ నామం ఉత్తర రాజ్యం కలిగియుంది. ఈ విభజన తరువాత, లేఖనాల్లో ఇశ్రాయేలు అనేది సాధారణంగా ఉత్తర రాజ్యానికి వర్తిస్తుంది.

ఏదియెలాగున్నా, యూదాకు ఇశ్రాయేలు మీద కొన్ని తీర్మానించబడిన లాభకరము లున్నాయి. అందులో ప్రధానమైనది యెరూషలేము. యెరూషలేము రాజ నగరుగా ఉండడంలో, వారి జాతీయ ప్రభుత్వ విధానానికి అది కేంద్రమైయుంది అంతేగాక, దేవుడు నియమించిన జాతీయ మత కేంద్రమైయుంది. జాతికి సంబంధించిన ఐశ్వర్య నిధి అక్కడే ఉంది – దావీదు యొక్కయు సొలొమోను యొక్కయు ధనాగారం అక్కడే ఉంది. దేవాలయం అక్కడ ఉందంటే, సమయం గడచిపోగా, యాజకులును దేవుని వెదకనుద్దేశించిన జనులును ఉత్తరంనుండి దక్షిణానికి వలసపోగోరారు (2 దినవృత్తాంతములు 15:9, 10).

యూదా రమారమి 3, 435 చదరపు మైళ్ల విస్తీర్ణం గలదైయుంది, కాని దాని మత సంబంధమైన బలము దానికి మిన్నయైన స్థిరత్వాన్ని యిచ్చింది. ఒకే దేవాలయము, మార్చబడని యెరూషలేమను దావీదు సొలొమోనుల పురము దానికి రాజధాని నగరుగా ఉంది. ఇశ్రాయేలుకైతే – బేతేలు, దాను అనే రెండు ఆరాధనా కేంద్రాలున్నాయి: షెకెము, తిర్సా, సమరయ అనే మార్పు చెందుకొంటూ వచ్చిన రాజధానులున్నాయి. ఇది ఇశ్రాయేలు మధ్య ఐక్యతకు కష్టతరమౌతుంది.

ఇశ్రాయేలు 209 సంవత్సరాల కాలం కొనసాగింది అంటే, క్రీ.పూ. 931నుండి క్రీ.పూ. 721వరకు; అయినా, ఈ కాలంలో తొమ్మిది రాజ వంశాలకు సంబంధించి పంతొమ్మిది మంది రాజులు సింహాసనాన్ని పట్టుకున్నారు. ప్రతి రాజ వంశం హత్యతో ఆరంభమై హత్యతో ముగిస్తుంది. యూదా రమారమి 345 సంవత్సరాలు, అంటే క్రీ.పూ. 931నుండి 586వరకు కొనసాగింది, దావీదు సంతతిలోనుండి 20 మంది రాజులు ఏలుబడి చేశారు. సింహాసనాన్ని బలవంతంగా చేజిక్కించుకున్న రాణియగు అతల్యా ఆరు సంవత్సరాల ఏలుబడి కాలంలో మాత్రమే దావీదు వంశ క్రమానికి అంతరాయం కలిగింది.

సమరయ నాశనం చేయబడిన తరువాత, అష్షూరీయులచే ఉత్తర రాజ్యం చెరగొని పోబడగా, దక్షిణ రాజ్యమైన యూదా యింకను 136 సంవత్సరాలు కొనసాగింది. అటు పిమ్మట బబులోనీయులచే చెరగొని పోబడింది.

ఉత్తర రాజ్యము మరెన్నటికి తిరిగి కట్టబడకుండునట్లు పూర్తిగా కనబడకపోయింది. దక్షిణ రాజ్యమైతే, డెభై సంవత్సరాల చెరానంతరం, శేషించినవారి ద్వారా ఉజ్జీవింప జేయబడినదై, యెరూషలేమునకు తిరిగివచ్చి, దేవాలయాన్నీ, పట్టణాన్నీ తిరిగి కట్టుకుంది.

ఈ రెండు రాజ్యాలు లేచి పడిపోవడానికి సంబంధించిన చరిత్ర, అవి నిర్మాణమైనది మొదలుకొని వాటి పతనానికి సంబంధించి యూదా ఇశ్రాయేలు రాజులు ప్రవక్తల చుట్టు తిరుగుతూ ఉంటుంది. అందువలన, ఏ పఠనమైనా, ఈ రాజ్యాలకు సంబంధించి, ఆయా రాజులు ప్రవక్తల పఠనానికి సంబంధించినదై ఉంటుంది.

**నేర్చుకోవలసిన పాఠం:**
**దేవుని గవిని - ప్రక్కనే నరక ద్వారముంది.**

---

సూచన

[1]2 సమూయేలు 5:4 చూడు.